మార్చి 15న పోలీసు వాహనాల వేలం

ప్రజాశక్తి – రాజమహేంద్రవరం

జిల్లా పోలీస్ విభాగానికి చెందిన కాలం చెల్లిన 16 పోలీస్ వాహనాలను నాలుగు లాటులుగా విభజించి మార్చి 15న వేలం నిర్వహించనున్నట్లు ఎస్పి కార్యాలయం సోమవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఆన్ లైన్ పద్ధతి ద్వారా వేలం జరుగుతుందన్నారు ఆసక్తి గలవారు www.konugolu.ap.gov.in వెబ్‌సైట్‌లో బిడ్డింగ్ వేయాల్సిందిగా సూచించారు. ఈ వాహనాలు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఉన్నాయని, ఆసక్తి కలిగినవారు చూసుకోవచ్చన్నారు. పూర్తి వివరాల కోసం పి.సంజీవ్ కుమార్ 94407 52233, వి.శ్రీను 85550 34355 నెంబర్లలో సంప్రదించాలన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

జోరుగా తాగునీటి వ్యాపారం

- యథేచ్ఛగా నీటిశుద్ధి కేంద్రాలు
- శుభ్రత లేని క్యాన్లు
- కలుషిత జలాల విక్రయం

ప్రజాశక్తి– రాజమహేంద్రవరం ప్రతినిధి

జిల్లాలో మినరల్ వాటర్ పేరుతో నాణ్యతా ప్రమాణాలు లేని ప్యాకేజ్ డ్రింకింగ్ వాటర్ యథేచ్ఛగా విక్రయాలు జరుగుతున్నాయి. వేసవి ప్రారంభం కావటంతో జిల్లాలో నీటి వ్యాపారం జోరుగా సాగుతోంది. అత్యధిక మంది వ్యాపారులు బోరు నీటినే క్యాన్లలో నింపి.. విక్రయిస్తున్నారు. కలుషిత జలాలను సరఫరా చేస్తున్నారు. దీంతో చాలామంది ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారు. జిల్లాలో సుమారు 3 లక్షలకు పైగా కుటుంబాలు క్యాన్లలో మినరల్ నీటినే వినియోగిస్తున్నారు. నీటికోసం సుమారు రూ.20కోట్ల వరకు ఖర్చు చేస్తున్నారు. గ్రామాల్లో పుట్టగొడుగుల్లా నీటిశుద్ధి కర్మాగారాలను ఏర్పాటు చేశారు. కర్మాగార యజమానులకు ఒక్కో 20 లీటర్ల క్యాన్ నీటి తయారీకి రవాణా ఖర్చులతో కలిపి రూ.6 కంటే ఎక్కువ కావడం లేదు. వినియోగదారులకు మాత్రం రూ.10 నుంచి రూ.20వరకు విక్రయిస్తూ దోచుకుంటున్నారు. 200 మిల్లీ లీటర్ల వాటర్ ప్యాకెట్లు తయారు చేసి. రూ.2 చొప్పున విక్రయిస్తున్నారు. వీటిపై తయారీ తేదీ ముద్రించడం లేదు కేవలం శుద్ధిచేసిన నీరు అనే నమ్మకంతో వినియోగదారులు వీటిని వాడుతున్నారు.

కొన్నింటికే అనుమతులు

జిల్లాలో సుమారు 680కిపైగా ఆర్ఓ ప్లాంట్లు ఉన్నాయి. వీటిలో కేవలం పదుల సంఖ్యలో నీటి శుద్ధి కర్మాగారాలకు మాత్రమే అనుమతులు ఉన్నట్లు తెలుస్తోంది. సాధారణంగా ఐఎస్ఐ ప్రమాణాలతో నీటి శుద్ధి కర్మాగారం ఏర్పాటు చేయాలంటే రూ.35 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు పెట్టుబడి కావాలి. జిల్లా పరిశ్రమల శాఖ, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారుల నుంచి అనుమతులు ఉండాలి. కానీ జిల్లాలో చాలామంది సుమారు రూ.3 లక్షల పెట్టుబడితో అనధికారికంగా నీటిశుద్ధి ప్లాంట్‌ను ఏర్పాటు చేసి వ్యాపారం సాగిస్తున్నారు. పలు ప్రాంతాల్లో అనుమతులు లేకుండా బోర్లు వేసి నీటిని తోడేస్తున్నారు. కొందరు నిబంధనలు ఉల్లంఘిస్తూ.. కేవలం బోరు వాటర్‌ను క్లోరినేషన్ చేసి వడపోసి క్యాన్లలో నింపుతున్నారు. మరికొన్ని ఆర్ఓ ప్లాంట్లలో కనీసం వడపోత కూడా లేకుండా బోర్లు, మున్సిపాలిటీ కొళాయి వాటర్‌ను క్యాన్లలో నింపి విక్రయిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యత ప్రమాణాలు పాటించాల్సి ఉంది.

ప్యాకేజ్ డ్రింకింగ్‌కు పాటించాల్సిన నిబంధనలు

ఆర్ఓ ప్లాంట్లలో ముందుగా నీటిని క్లోరినేషన్ చేయాలి. తర్వాత ప్రత్యేకమైన శాండ్ ఫిల్టర్ ద్వారా వడపోయాలి. ఆపై కార్బన్ ఫిల్టర్స్, మైక్రాన్ ఫిల్టర్స్ ద్వారా శుభ్రం చేసి మరో కంపార్ట్‌మెంట్‌లోకి పంపాలి. ఆఖరి దశలో ఆక్సిజన్ పంపి ఓజోనైజేషన్ చేయాలి. ఈ దశలో మినరల్స్‌ను కలపాలి. కానీ ప్లాంట్లలో ఈ విధంగా నీటిని శుద్ధి చేయడం లేదు. ఐఎస్ఐ ప్రమాణాలతో నడిచే ఆర్ఓ ప్లాంట్లు జిల్లాలో ఐదారు మాత్రమే ఉన్నాయి. నీటిశుద్ధి కర్మాగారాలపై తరచూ తనిఖీలు నిర్వహించి నాణ్యతా ప్రమాణాలు పరిశీలించాలి. కానీ ఇంతవరకు ఒక్క ప్లాంటుపైకూడా తనిఖీలు లేవు. ఆహార తనిఖీ విభాగం, ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు వీటి వైపు కనీసం కన్నెత్తి చూడడం లేదు. దీంతో కలుషిత నీటి వ్యాపారం యథేచ్ఛగా సాగిపోతోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి.. మినరల్ పేరుతో కలుషిత జలాలు విక్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

వాటర్ ప్లాంట్ల నిర్వహణపై తనిఖీలు

జిల్లాలో వాటర్ ప్లాంట్ల నిర్వహణపై తనిఖీలు జరుగుతున్నాయి. ఆర్ఓ ప్లాంట్ల నిర్వాహకులు తప్పనిసరిగా ఆర్‌డబ్ల్యుఎస్‌తోపాటు పరిశ్రమల శాఖ వద్ద అనుమతులు తీసుకోవాలి. నీటినాణ్యతపై ఫుడ్ కంట్రోల్ శాఖ అధికారులు తనిఖీలు చేస్తున్నారు. అనుమతులు లేకపోతే నిర్వాహకులపై చర్యలు తప్పవు. నాణ్యతా ప్రమాణాలు పాటించని ఆర్ఓ ప్లాంట్ల నిర్వాహకులపై వినియోగదారులు ఫిర్యాదు చేయొచ్చు.

- బాలశంకర్, ఎస్ఇ ఆర్‌డబ్ల్యుఎస్

ఉపాధి, పెన్షన్లు, అర్జీలపై కలెక్టర్ సమీక్ష

ప్రజాశక్తి–రాజమహేంద్రవరం

అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్

ఉపాధి హామీ పథకంలో నిర్దేశించిన పని దినాలను కల్పించి లక్ష్యాలను పూర్తిచేయాలని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత స్పష్టం చేశారు. సోమవారం కలెక్టరేట్‌లో ఉపాధి హామీ, వైఎస్ఆర్ పెన్షన్ కానుక, రబీ ధాన్యం కొనుగోలు, వ్యవసాయ యంత్ర సేవాపథకం, గ్రామ వార్డ్ సచివాలయాలు, స్పందన అర్జీలు పరిష్కారం, ఎపిక్ కార్డ్, 6బి ఫారం ఆధార్ అనుసంధానం వంటి అంశాలపై అధికారులతో కలెక్టర్ మాధవీలత సమీక్షించారు. ఉపాధి హామీలో జిల్లాలో 59 లక్షల పనిదినాలకుగాను 83.19 శాతం మేర లక్ష్యాలను పూర్తి చేశామన్నారు. మిగిలిన లక్ష్యాలపై కార్యాచరణ నిర్దేశించుకుని ప్రగతి సాధించాలని స్పష్టం చేశారు. జిల్లాలో సగటు వేతనం రూ.2,21.01 అందించా మన్నారు. లక్ష్యలు పూర్తి చేయడంలో వెనుకబడిన మండలాలు త్వరితగతిన ప్రగతి సాధించాలన్నారు. రానున్న నెలలో జిల్లాలో వైఎస్ఆర్ పెన్షన్ పంపిణీ 1వ తేదీ ఉదయం 6 గంటలకే ప్రారంభించి సాయంత్రానికి పూర్తి చేసే విధంగా ఎంపిడిఒలు, మున్సిపల్ కమిషనర్లు చర్యలు చేపట్టాలన్నారు. స్పందనలో వచ్చిన ప్రతి అర్జీనీ నాణ్యతతో కూడిన విధంగా పరిష్కరించాలన్నారు. జిల్లాలో వైయస్సార్ యంత్ర సేవా పథకం అమల్లో భాగంగా 273 సిహెచ్‌సి గ్రూపులు లక్ష్యానికి గాను 146 గ్రూపులను ఎంపిక చేసిన బ్యాంకు ఖాతాలను ప్రారంభించారని, మిగిలిన గ్రూపులను కూడా ఆయా ఆర్‌బికెఎల్ ద్వారా ఎంపిక చేయడంలో వ్యవసాయ శాఖ అధికారులు రైతులతో సమావేశాలు నిర్వహించి లక్ష్య సాధన పూర్తి చేయాలన్నారు. జిల్లాలో రబీ పంటకు సంబంధించి రాజమహేంద్రవరం డివిజన్‌లో అనపర్తి, బిక్కవోలు, రంగంపేట మండలాల్లోనూ, కొవ్వూరు డివిజన్‌కు సంబంధించి తాళ్లపూడి, చాగల్లు మండలాల్లోనూ ముందస్తుగా కోతలు ప్రారంభమయ్యే అవకాశం ఉందన్నారు. ఈ మేరకు సంబంధిత అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, గన్నీబ్యాగ్‌ల అంచనా వంటి అంశాలకు సంబంధించి కార్యాచరణ ప్రణాళికతో సిద్ధంగా ఉండాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్ఓ జి.నరసింహులు, జిల్లా వ్యవసాయాధికారి ఎస్.మాధవరావు, డ్వామా పీడీ జిఎస్.రామ్ గోపాల్, డిఆర్‌డిఎ పీడీ సుభాషిణి, డిఎల్ఒ వీణాదేవి పాల్గొన్నారు.

ఆదుకోవాలని హోమ్ మంత్రికి రైతుల వినతి

ప్రజాశక్తి–తాళ్లపూడి

రైతులతో మాట్లాడుతున్న తహశీల్దారు

బయ్యవరం కొండల్లోని జీడి మామిడితోటలో ఆదివారం జరిగిన అగ్ని ప్రమాదం కారణంగా పంటను కోల్పోయి నష్టపోయిన తమను ఆదుకోవాలని పలువురు రైతులు హోమ్ శాఖ మంత్రి తానేటి వనితను కలిసి వినతపత్రం అందజేశారు. మండలంలోని ప్రక్కిలంకలో జరిగిన ఒక కార్యక్రమంలో మంత్రిని కలిసి రైతులు సమస్యను వివరించారు. సోమవారం తహశీల్దారు టి.రాధిక, ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాస్ సంఘటనా ప్రదేశాన్ని సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాధిత మహిళా రైతులు ఎం.కుమారి, పి.సరోజినీ, జి.రాజ్యలక్ష్మి, కె.ధనలక్ష్మి తదిత రైతులు అధికారులతో మాట్లాడుతూ కొండపై మంటలు వస్తున్న విషయాన్ని తెలుసుకునే పరుగున కొండ ఎక్కేటప్పటికీ పంట పూర్తిగా అగ్నికి ఆహుతి అయిందని, నష్టం వివరాలు సర్వే చేయించి తమ న్యాయం చేయాలని కోరారు.

తాత్కాలికంగా కాల్దారి రైల్వే అండర్ బ్రిడ్జి మూసివేత

ప్రజాశక్తి – ఉండ్రాజవరం

మండలంలో రైల్వే లైన్ల ఆధునీకరణలో భాగంగా కాల్దారి వద్ద ఏర్పాటు చేసిన రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జి తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు రైల్వే అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. కాల్దారి, వేలివెన్ను గ్రామాల మధ్య రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జి మరమత్తులు, వాటర్ లీకేజీ నిమిత్తం బుధ, గురువారాలు రెండు రోజులపాటు తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్టు తెలిపారు. ఆయా గ్రామాల ప్రజలు, భారీ వాహనాలు, కార్లు, వాహనదారులు గమనించాల్సిందిగా కోరారు.

ప్రణాళికాబద్ధంగా చదివించాలి : డిఇఒ

ప్రజాశక్తి – రాజమహేంద్రవరం

సమావేశంలో మాట్లాడుతున్న డిఇఒ

పది విద్యార్థులను పరీక్షలకు ప్రణాళికాబద్ధంగా చదివించాలని డిఇఒ ఎస్.అబ్రహాం ఉపాధ్యాయులను ఆదేశించారు. స్థానిక ఐఎల్‌టిడి జంక్షన్ వద్ద గల శ్రీసత్య సాయి గురుకులం ఆడిటోరియంలో జిల్లాలోని 19 మండలాల పదో తరగతి బోధించే తెలుగు, గణితం సబ్జెక్ట్ ఉపాధ్యాయులతో సోమవారం ఆయన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. తొలుత మండలాల వారీగా ఇప్పటివరకూ ఉన్న విద్యార్థుల స్థితిగతులు, స్థాయిలపై సమీక్ష జరిపారు. చదువులో వెనుకబడి ఉన్న విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రత్యేక తరగతులు కూడా కేవలం చదివించడమే కాక విద్యార్థి సందేహ నివృత్తికి వినియోగించుకోవాలన్నారు. మాదిరి ప్రశ్నపత్రాలు, ఒఎంఆర్ షీట్, జవాబులు రాసే బుక్‌లెట్‌పై కూడా విద్యార్థికి వివరించాలన్నారు. 9వ తేదీ నుండి నిర్వహించబోయే ప్రి పబ్లిక్ పరీక్షలను అత్యంత కట్టుదిట్టంగా నిర్వహించాలన్నారు. ప్రశ్నపత్రాలు జిల్లా పరీక్షల నిర్వహణా సంస్థ సరఫరా చేస్తుందని, ఈ అంశంపై ఎవరూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టవద్దని చెప్పారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఉప విద్యా శాఖాధికారి ఎమ్.తిరుమలదాస్, సత్య సాయి గురుకులం ప్రిన్సిపల్ గురయ్య, 620 మంది ఉపాధ్యాయులు హాజరయ్యారు.

మహిళా వికాసం వర్ధిల్లాలి : డిఎస్‌పి

ప్రజాశక్తి–కడియం

వేడుకల్లో మాట్లాడుతున్న డిఎస్‌పి శ్రీలత

మహిళా వికాసం వర్ధిల్లాలని రాజమహేంద్రవరం సౌత్ జోన్ డిఎస్పి ఎం.శ్రీలత పేర్కొన్నారు. యుటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బిఎవి.ఆనంద్ కుమార్, ఆకుల వీర్రాజు, మహిళా కమిటీ ఎం.వనజ ఆధ్వర్యంలో వేమగిరిలో సోమవారం నిర్వహించిన మహిళా దినోత్సవంలో శ్రీలత మాట్లాడుతూ మహిళా రక్షణకి అనేక చట్టాలు ఉన్నాయని , మహిళా సంక్షేమానికి అనేక పథకాలు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఎంఇఒ వి.లజపతిరాయ్ మాట్లాడుతూ నేటి తరం మహిళలు అన్నింటా పురుషులతో పోటీ పడుతున్నారన్నారు. అనంతరం డిఎస్పి శ్రీలత గాయని బేబీ, మరో పదిమంది మహిళా ఉపాధ్యాయులకు ఘన సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్లు చిలుకూరి శ్రీనివాసరావు, సాకా అనిత, జిల్లా ట్రెజరర్ ఈవీవీఎస్ఆర్ ప్రసాద్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు పల్లి రాజు, బి.సుధా, యుటిఎఫ్ నాయకులు భీమయ్య, అబ్బాయి, చోడిశెట్టి బాలాజీ, శాస్త్రి పాల్గొన్నారు.

కార్టూ'నిజం'

ఏటట్టా సూత్తావ్.. తలుపులు మూసేశారు.. వెనక్కి పోదాం పద..!!

సమావేశంలో మాట్లాడుతున్న చందన

'సంక్షేమ పథకాలు జగన్‌తోనే సాధ్యం'

ప్రజాశక్తి–ధవళేశ్వరం

సంక్షేమ పథకాలు అమలు చేయాలంటే సిఎం జగన్‌తోనే సాధ్యమని వైసిపి రూరల్ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ అన్నారు. ఎర్రకొండలో సచివాలయం వద్ద సోమవారం నిర్వహించిన గృహ సారథులు, సచివలయ కన్వీనర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న నిర్దేశించిన మార్గంలో వైసిపి కుటుంబసభ్యులంతా నడవాలని నాగేశ్వర్ అన్నారు. గహసారథులు తమకు నిర్దేశించిన కుటుంబాలను కలసి వాళ్లతో కనీసం 20 నిముషాలు మాట్లాడి వారితో మమేకమై వారికి అందుతున్న పథకాల వివరాలు తెలుసుకోవాలని సూచించారు. ఎవరికైనా ఇబ్బందులు ఉంటే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జెసిఎస్ మండల కన్వీనర్ తంటికొండ విష్ణు మూర్తి, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ మరిడయ్య, హితకారిణి డైరెక్టర్ సరితరాణి, ముత్యాల పోసి కుమార్ పాల్గొన్నారు.

బహుమతులు అందజేస్తున్న ఎస్ఐ బాషా

శ్రీ చైతన్యలో ఐ క్వెస్ట్ పోటీలు

ప్రజాశక్తి – రాజమహేంద్రవరం

మోరంపూడిలోని శ్రీచైతన్య టెక్నో స్కూల్‌లో సోమవారం ఐ క్వెస్ట్ టాలెంట్ షోలో గెలుపొందిన విద్యార్థులకు ట్రాఫిక్ ఎస్ఐ హమీద్ బాషా పాల్గొని బహుమతులు అందజేశారు. అనంతరం జరిగిన సభలో ఎజిఎం యలమంచిలి నాగేంద్రశ్రీనివాస్ మాట్లాడుతూ పిల్లల్లో సజనాత్మకత పెంపొందించడానికి ఈ పోటీలు ఎంతగానో దోహదం చేస్తాయని చెప్పారు. ఎస్ఐ బాషా మాట్లాడుతూ ప్రైమరీ విద్యార్థుల్లో మేధస్సు పెంచడానికి ఈ పోటీలు ఎంతగానో ఉపయోగ పడతాయన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో రుడా ఛైర్‌పర్సన్ షర్మిళ రెడ్డి విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రీజినల్ ఇంఛార్జి రామాంజనేయులు, జోనల్ కో ఆర్డినేటర్ ఆనంద్, సౌజన్య, లావణ్య, పార్వతి, ప్రశాంతి, కాకినాడ ప్రిన్సిపల్ లక్ష్మి, అమలాపురం ప్రిన్సిపల్ సుధ, పాలకొల్లు ప్రిన్సిపల్ లక్ష్మి, రాజమహేంద్రవరం ప్రిన్సిపల్ శైలజ, ప్రైమరీ ప్రిన్సిపల్ హేమ, వైస్ ప్రిన్సిపల్ రమణి పాల్గొన్నారు.

అంబేద్కర్ పేరున టోర్నమెంట్ అభినందనీయం

ప్రజాశక్తి – నిడదవోలు

భారత రాజ్యాంగనిర్మాత. భారతరత్న ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పేరు మీద చర్చ్ పేట యూత్ టోర్నమెంట్ నిర్వహించటం అభినందనీయమని నిడదవోలు సిఐ వెంకటేశ్వరరావు అన్నారు. చర్చ్ పేట యూత్ ఆధ్వర్యంలో నిడదవోలు ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో 15రోజులు పాటు జరిగిన క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతుల ప్రదానోత్సవంలో కెవిపిఎస్ రాష్ట్ర నాయకులు జువ్వల రాంబాబు, నిడదవోలు ఎస్ఐ పి.నాగరాజు, సోమేశ్వరరావు, ఎన్.రమేష్ పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. రాంబాబు మాట్లాడుతూ నిడదవోలులో తక్షణమే నిర్మాణంలో ఆగిపోయిన మినీ స్టేడియంను పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు.

270 మందికి కంటి వైద్య సేవలు

ప్రజాశక్తి – సీతానగరం

సోమవారం సీతానగరం కస్తూర్బా గాంధీ ఆశ్రమంలో రామకష్ణ మిషన్, పరమహంస యోగానంద కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. 270 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. కంటిలో శుక్లాల ఆపరేషన్ నిమిత్తం 15 మందిని పరమహంస యోగానంద ఆసుపత్రికి తరలించారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ సత్యం రమేష్ బాబు, డాక్టర్ వై రామచంద్రరావు, డాక్టర్ రాయుడు శ్రీనివాస్, డాక్టర్ టివి.సుబ్బారావు, ఆశ్రమ ప్రతినిధి జి.సుశీల, వెంకటరమణ నరసింహారావు, గద్దె బ్రహ్మన్న, ముత్యాలమ్మ కుమార్తెలు విమలాదేవి, కమల కుమారి, కె.శ్రీనివాస్, చంటిబాబు తదితరులు పాల్గొన్నారు.

'శ్రీ విజేత'లో సరిహద్దు గాంధీ జయంతి

ప్రజాశక్తి–తాళ్లపూడి

భారత స్వాతంత్ర పోరాటంలో మహాత్ముని అడుగుజాడల్లో నడిచి దేశ విభజనను వ్యతిరేకించిన మహోన్నత వ్యక్తి ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ అని శ్రీ విజేత హైస్కూల్ హెచ్‌ఎం డాక్టర్ జొన్నకూటి ప్రమోద్ కుమార్ అన్నారు. సోమవారం అబ్దుల్ గఫార్ జయంతి సందర్భంగా పాఠశాల ఆవరణలో ఖాన్ చిత్రపటానికి ఉపాధ్యాయులు విద్యార్థులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ దేశ విభజనను వ్యతిరేకించిన కారణంగా 16 ఏళ్ల పాటు పాకిస్తానీ జైల్లో నిర్బంధ జీవితం అనుభవించి సరిహద్దు గాంధీగా పేరుగాంచారని అన్నారు. అనిత, కరుణ, దివ్య, మల్లిబాబు పాల్గొన్నారు.

మురుగు నీటి కాలువ పూడ్చివేతపై ఫిర్యాదు

ప్రజాశక్తి–ఉండ్రాజవరం

యంత్రంతో చెత్తను కాలువలోకి వేస్తున్న సిబ్బంది

పంట కాలువలను, మురుగు డ్రైన్లను పరిరక్షించాల్సిన అధికారులే, చెత్తా చెదరాలతో వాటిని పూడ్చి వేయడం దారుణమంటూ ఆ ప్రాంత రైతులు ఆవేదనతో జిల్లా కలెక్టర్‌కు సోమవారం స్పందనలో ఫిర్యాదు చేశారు. మండలంలో మోర్త నుంచి చివటం వరకు ఉన్న పంట పొలాల మురుగు నీరు ప్రవహించే గోస్తనీ నదిని మోర్త డ్రైన్‌గా పిలుస్తారు. సుమారు 1000 ఎకరాలకు పైగా పంట పొలాల మురుగునీరు ఈ డ్రైన్ ద్వారా ప్రవహించి, చివటం వద్ద ప్రధాన కాలువలో కలుస్తుంది. ఈ డ్రైన్ పూడికతీత కోసం ప్రభుత్వం ఎప్పటికప్పుడు రూ.లక్షల వ్యయం ఖర్చు చేస్తూనే ఉంది. 2020–21లో రూ.23 లక్షలతో ఈ డ్రైన్ పూడికతీత పనులు జరిగాయి. ఒకవైపు రూ.లక్షల వ్యయంతో డ్రైన్స్ అధికారులు పూడిక తీయిస్తుంటే, మరోవైపు పంచాయతీ అధికారులు, గ్రామంలో సేకరించిన చెత్తతో డ్రైన్లను పూడ్చి వేయడం సబబేనా అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు. మండల కేంద్రమైన ఉండ్రాజవరం నుంచి తాడిపర్రు వెళ్లే రహదారి వెంబడి పంచాయతీ సిబ్బంది చెత్తను డంప్ చేస్తారు. సాయంత్రం చీకటి పడగానే ఆ చెత్తకు నిప్పంటిస్తారు. సగం కాలిపోగా మిగిలిన చెత్తను యంత్రాల సాయంతో మోర్త డ్రైన్‌లోకి నెట్టి వేస్తారు. ఈ తతంగం మొత్తం రోజువారీ కార్యక్రమంలా గ్రామ పంచాయితీ అధికారుల సమక్షంలోనే జరగడం చూస్తుంటే పారిశుధ్యంపై వారికున్న ప్రత్యేక శ్రద్ధకు అద్దం పడుతున్నట్లు ఉంది. చెత్తకు పెట్టే నిప్పు వల్ల వచ్చే పొగతో అటుగా వెళ్లే ప్రయాణికులు, స్థానిక ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కోవడం పరిపాటిగా మారింది. ఈ విషయమై అనేకమార్లు పంచాయతీ అధికారులకు మొర పెట్టుకుంటున్నప్పటికీ, వారు పట్టించుకోకుపోవడంతో స్థానికులు నేరుగా కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి సోమవారం స్పందనలో ఫిర్యాదు చేశారు. ఇళ్ల మధ్యలో చెత్తను వెయ్యడం, దానికి నిప్పటించడం వల్ల తాము ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని స్థానికులు, చెత్తను కాలువలో వేయడం వల్ల పూడిపోతున్న కాలువను పరిరక్షించాలని సుమారు 80 మంది బాధితులు, రైతులు మూడు ఫిర్యాదుల్లో కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు.

బిల్లుల కోసం ట్యాంక్ ఎక్కిన వ్యక్తి

ప్రజాశక్తి – సీతానగరం



వాటర్ ట్యాంక్ ఎక్కిన వ్యక్తి

ఇనగంటివారిపేటలో ఆత్మహత్య చేసుకుంటానని ఒక యువకుడు సోమవారం వాటర్ ట్యాంక్ ఎక్కి వీరంగం చేశాడు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడకు చేరుకుని యువకుడితో సంభాషించారు. ప్రభుత్వ భవనాలకు ఎలక్ట్రికల్ పనులు చేసిన బిల్లులు ఇవ్వడం లేదని తనకు ఆత్మహత్యే శరణ్యమని బాధిత యువకుడు దార్ల బ్రహ్మం తెలిపాడు. పోలీసులు సమస్య పరిష్కరిస్తామని నచ్చజెప్పి ట్యాంకు పైనుంచి కిందకు దింపి పోలీస్ స్టేషన్‌కు తరలించి పూర్తి వివరాలు సేకరిస్తున్నారు.

బాల్ బ్యాడ్మింటన్‌లో విద్యార్థినుల ప్రతిభ

ప్రజాశక్తి–చాగల్లు

మండలంలోని ఊనగట్ల జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి బాలికల జూనియర్ బాల్ బ్యాడ్మిన్ ఛాంపియన్‌షిప్ పోటీలకు పుల్లూరి మౌనిక సాయి, గుడాల నాగ భవాని ఎంపికైనట్టు పాఠశాల హెచ్‌ఎం టిఎస్.రామానుజన్ తెలిపారు. విద్యార్థులను పీడీ లెనిన్ బాబును విద్యా కమిటీ చైర్మన్ మడిపల్లి శివన్నారాయణ, గ్రామ సర్పంచ్ మట్ట వెంకట్రావు, పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు నందిగం శ్రీనివాసు సిబ్బంది అభినందనలు తెలిపారు.

మెరుగైన వైద్యం అందించాలని వినతి

ప్రజాశక్తి–రాజానగరం

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం సమీపంలో చెరువుపాలెం గ్రామనికి చెందిన పాత్ర విజయకు మెరుగైన వైద్యం అందించాలని రాజానగరానికి చెందిన ముప్పిడి శ్రీను, పిడుగు సురేష్, గొంతిన సూరిబాబు అన్నారు. దీనిపై ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఇన్‌ఛార్జి వైద్యులు డాక్టర్ గట్టి భాస్కర్‌కు సోమవారం వినతిపత్రం అందచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 17న కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేశారని, అది వికటించి మరలా సోమవారం శాస్త్ర చికిత్స చేశారని చెప్పారు. దీనికి వైద్యుల నిర్లక్ష్యమే కారణం అన్నారు. రోగికి ఏమైనా ప్రమాదం జరిగితే ఆసుపత్రి వైద్యులు బాధ్యత వహించాలన్నారు.

'జొన్నకూటి'కి పురస్కారం

ప్రజాశక్తి–తాళ్లపూడి

అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా తెలంగాణ సామాజిక రచయితల సంఘం, 'ఫోర్డర్ తెలుగు దినపత్రిక సంయుక్తంగా కరీంనగర్‌లో నిర్వహించిన కవి సమ్మేళనంలో తాళ్లపూడి శ్రీ విజేత హైస్కూల్ హెచ్‌ఎం, కవి రచయిత డాక్టర్ జొన్నకూటి ప్రమోద్ కుమార్ సాహిత్య రత్న పురస్కారం అందుకున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో సాహిత్య సామాజిక రంగాలలో విశిష్ట సేవలు అందించిన 20 మందికి అందించిన పురస్కారాల్లో ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రమోద్ కుమార్ ఎంపికయ్యారు. అవార్డు అందుకున్న ప్రమోద్ కుమార్‌ను సోమవారం పాఠశాలలో అభినందించారు. కరీంనగర్ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి ద్వారా ఆయన అవార్డు అందుకున్నారు. శ్రీ విజేత హై స్కూల్ వ్యవస్థాపక కరస్పాండెంట్ మోపిదేవి విజయలక్ష్మి ప్రమోద్ కుమార్‌ను అభినందించిన వారిలో ఉన్నారు.

వెలగదుర్రులో ఘనంగా అన్నదానం

ప్రజాశక్తి – ఉండ్రాజవరం

మండలంలోని వెలగదుర్రులో రామాలయం వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామకాపు సేవా సంఘం ఆధ్వర్యంలో సోమవారం సీతారాముల కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. ఆలయం వద్ద నిర్వహించిన అన్నదానానికి గ్రామస్తులతోపాటు, పరిసర గ్రామాల నుంచి పెద్దసంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు యాతం రాజు, జగతా సూర్యనారాయణ, పిండి వెంకటరత్నం, దొడ్డా వెంకన్న, మొఖమాటం సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

చోరీ కేసులో నిందితుల అరెస్టు

ప్రజాశక్తి-రామచంద్రపురం

పట్టణంలోని అఫీషియల్ కాలనీలో ఫిబ్రవరి 26న పోసిన వీరబాబు ఇంట్లో చోరీకి పాల్పడిన నిందితులను సోమవారం అరెస్ట్ చేశారు. వీరబాబు కుటుంబ సభ్యులు కాకినాడ ఆసుపత్రికి వెళ్లిన సమయంలో తాళాలు పగలగొట్టి ఇంట్లో 32 కాసులు బంగారం రూ.2.5 లక్షలు నగదు అపహరించినట్లు తెలిపారు.ఏలూరు జిల్లా ధర్మాజీ గూడెంకు చెందిన చింతలపూడి జస్వంత్ ఖమ్మం జిల్లా మధిర గ్రామానికి చెందిన చందగిని నాగభిషవైత బాబులను నేరస్తులుగా గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. డీఎస్పీ బాలచంద్రారెడ్డి, సిఐ దుర్గారావు, ఎస్ఐ సురేష్ బాబు కేసు దర్యాప్తు చేశారు.

అదృశ్యమైన చిన్నారి మృతి

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

కనిపించడం లేదనుకున్న చిన్నారి విగత జీవిగా కనిపించడంతో కన్న తల్లిదండ్రులకు కడుపుకోత మిగిల్చింది. వడ్లూరుకు చెందిన కట్టా లోకృశ్రీ (3) ఆడుకుంటూ ప్రమాదవశాత్తు ఆదివారం కాలువలో పడి మతి చెందింది. చిన్నారి కనబడటం లేదని తల్లిదండ్రులు వెంకట శ్రీనివాస్, ఉమా కృష్ణవేణి ఆందోళన చెందారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో గాలించారు, సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారు, పాప ఆచూకీ లభ్యం కాకపోవడంతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసారు. సోమవారం ఉదయం చిన్నారి లోకృశ్రీ విగతజీవిగా కాలువలో కనబడటంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరయ్యారు.

బస్సు ఢీకొని వృద్ధురాలికి గాయాలు

ప్రజాశక్తి -దేవరపల్లి

చిన్నాయిగూడెంలో సోమవారం ఆర్‌టిసి బస్సు ఢీకొని ఒక వృద్ధురాలు తీవ్రంగా గాయపడింది. కోరుమామిడికి చెందిన దుర్గమ్మ ఆర్‌టిసి బస్సు ఎక్కింది. మధ్యలో టిఫిన్ తెచ్చుకోవడం కోసం బస్సు దిగగా ఆమె బస్సు దిగడం గమనించని డ్రైవర్ బస్సు ముందుకు పోనివ్వడంతో బస్సు చక్రం ఆమె కాళ్ళపై నుంచి వెళ్లిపోయాయి. దీంతో ఆమె రెండు కాళ్లు విరిగిపోయాయి. స్థానికులు ఆమెను కారులో రాజమహేంద్రవరం తరలించారు.

గోదావరిలో గల్లంతైన యువకుడు మృతి

ప్రజాశక్తి - ఆత్రేయపురం

గోదావరి నదిలో స్నానానికి దిగి ప్రమాదవశాత్తు గల్లంతై యువకుడు మతి చెందిన సంఘటన మండలంలోని వద్దిపర్రు వద్ద చోటు చేసుకుంది. పోలీసులు వివరాలు ప్రకారం ఆలమూరు మండలం మడికి గ్రామానికి చెందిన సమ్మింగి శివ (24) ఆదివారం తన స్నేహితులతో బయటకు వెళ్తున్నానని తల్లికి చెప్పాడు. వద్దిపర్రు శివారు వద్ద గౌతమి గోదావరి నదిలో స్నేహితులతో కలిసి దిగి ప్రమాదవశాత్తు గల్లంతయ్యాడు ఈ విషయాన్ని స్నేహితుడు ప్రసాద్ తల్లికి చెప్పగా కుటుంబ సభ్యులు పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. సోమవారం సాయంత్రం గల్లంతయిన సమీపంలోని మతదేహం లభ్యం అయింది. పోస్టుమార్టం నిమిత్తం కొత్తపేట ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ సిహెచ్. సుధాకర్ తెలిపారు.

చెరువులో పడి పిఇటి మరణం

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

మండలంలోని పడమర ఖండ్రిక గ్రామానికి చెందిన పిఇటి కాయల రాంబందు (47) మద్యం మత్తులో చెరువులో పడి సోమవారం మతి చెందినట్లు అంగర ఎస్ఐ టి.చంటి తెలిపారు. ఆలమూరు మండలం సంధిపూడి జెడిపి ఉన్నత పాఠశాలలో రాంబందు పిఇటిగా పని చేస్తున్నారు. మద్యానికి బానిసైన రాంబందు ఈ నెల 5న బయటికి వెళ్లి సోమవారం మధ్యాహ్నం అంగర చెరువులో శవంగా కనిపించినట్లు అతని సోదరుడు గంగరాజు ఫిర్యాదులో పేర్కొన్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

రూ.8 లక్షల రేషన్ బియ్యం పట్టివేత

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని జొన్నాడలో విజిలెన్స్ శాఖ సోమవారం నిర్వహించిన దాడుల్లో 121 బస్తాల్లో తరలిస్తున్న సుమారు రూ.8.12 లక్షల విలువైన 5.30 టన్నుల రేషన్ బియ్యాన్ని సోమవారం సీజ్ చేసారు. ఎంఎస్ఒ సుబ్బరాజు తెలిపిన వివరాలు ప్రకారం ముందస్తు సమాచారంతో జిల్లా విజిలెన్స్ ఎస్‌పి ఆదేశాల మేరకు విజిలెన్స్ సిఐ టి.శ్రీనివాస్, తహసీల్దార్ ఐపి.శెట్టి ఆధ్వర్యంలో అధికారుల బందం దాడి చేసి అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకుని మండపేటలోని గోదాముకు తరలించామని తెలిపారు. బియ్యం రవాణా చేస్తున్న వ్యాన్‌ను సీజ్ చేసి ఆలమూరు పోలీసులకు అప్పగించారు. ఎస్ఐ శివ ప్రసాద్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వ్యాన్ ఢీకొని యువతి మృత్యువాత

ప్రజాశక్తి - కోటనందూరు

కోటనందూరు ప్రధాన రహదారిలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో యువతి మృతి చెందింది. స్థానిక ఎస్ఐ స్వామినాయుడు తెలిపిన వివరాల మేరకు కాదా బాబూరావు, దోషం జ్యోతి సోమవారం బైకుపై నర్సీపట్నం వెళ్లారు. తిరిగి అదే బైకుపై జ్యోతి స్వగ్రామమైన కాకినాడలోని జగన్నాధపురానికి బయలుదేరారు. వారు కోటనందూరు వచ్చేసరికి ప్రధానరహదారిపై పార్శిల్‌వ్యాన్ ఢీకోంది. ఈ ప్రమాదంలో జ్యోతి(21) అక్కడికక్కడే మృతి చెందింది. మృతదేహాన్ని తుని ఏరియా ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించామని ఎస్ఐ స్వామి నాయుడు తెలిపారు. ఈ ప్రమాదం అనంతరం యువకుడు పరారయ్యాడని తెలిపారు. దర్యాప్తు జరుగుతుందన్నారు.



లాలిత్యను అభినందిస్తున్న కలెక్టర్

యూత్ ఫెస్టివల్‌కు లక్ష్మీ లాలిత్య

ప్రజాశక్తి-ధవళేశ్వరం

జాతీయ యూత్ పార్లమెంట్ ఫెస్టివల్-2023కు గైట్ స్కూల్ ఆఫ్ ఫార్మసీకి చెందిన లక్ష్మీ లాలిత్య రాష్ట్రం తరపున ఎంపికవడం అభినందనీయమని కలెక్టర్ మాధవీలత అన్నారు. సోమవారం కలెక్టర్ ఛాంబరులో ఢిల్లీలో సెంట్రల్ హాల్ ఆఫ్ పార్లమెంట్‌లో పాల్గొని ప్రశంసాపత్రాన్ని అందుకున్న లక్ష్మీలాలిత్య కలెక్టర్ మాధవీలత అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ యండి.ధనరాజు, ఎన్ఎస్ఎస్ పిఒ మీరాలక్ష్మి ఉన్నారు.

హోమియో డాక్టర్ మాధవిని సన్మానిస్తున్న న్యాయవాదులు

దివిలిలో న్యాయ విజ్ఞాన సదస్సు

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి వై.బెన్నయ్య నాయుడు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి జి.హర్ష కుమార్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి.బుల్లెమ్మల ఆదేశాల మేరకు సోమవారం పెద్దాపురం మండలం దివిలి గ్రామ సచివాలయంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో న్యాయవాది మడికి రాంబాబు లోక్ అదాలత్‌ల వల్ల సత్వర న్యాయ పరిష్కారం, ఉచిత న్యాయ సహాయం వంటి అంశాలపై వివరించారు. కామేశ్వరరావు లింగ నిర్ధారణ చట్టాలపై వివరించారు. అత్తిలి ప్రభూజి విద్య హక్కు చట్టంపై వివరించారు. ఎస్ దుర్గారావు మోటార్ వెహికల్ చట్టంపై వివరించారు.బి విజయలక్ష్మి మహిళా చట్టాలపై వివరించారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్క రించుకుని ఆ గ్రామంలోని హోమియో డాక్టర్ పి.మాధవిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ పెంకే శ్రీను, ఎంపీటీసీ గుండె పల్లి వీరభద్రం, గ్రామ పెద్దలు ఎన్ బాబ్జి రావు,పారా లీగల్ వాలంటీర్లు నూతలపాటి అప్పలకొండ, సూర్యనారాయణ మూర్తి, కేవీవి లక్ష్మి, కె.నాని బాబు, ఎం చంద్రరావు, సచివాలయం డిజిటల్ అసిస్టెంట్ పి.వీరమణికంఠ పాల్గొన్నారు.

వినియోగదారుల చట్టంపై అవగాహన

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక సత్తమ్మ కాలనీ లోని 3, 29 వార్డుల సచి వాలయ సిబ్బంది, వాలంటీర్లకు సోమవారం వినియోగదారుల చట్టంపై నిర్వహించిన సదస్సులో సంఘం అధ్యక్షులు భళ్లమూడి సూర్య నారాయణ మూర్తి మాట్లాడుతూ వినియోగ దారులు కొన్న ప్రతి వస్తువుకు రసీదు తీసుకోవాలన్నారు. వస్తువు కొనుగోలులో మోసానికి గురైనట్టు గుర్తిస్తే జిల్లా వినియోగదారుల పోరానికి ఫిర్యాదు చేసి న్యాయం పొందవచ్చన్నారు. అనంతరం వినియోగదారుల చట్టంపై అవగాహన కల్పించే మ్యాగజైన్స్ పంపిణీ చేశారు. సదస్సులో సచివాలయం కార్యదర్శి వి కన్నప రెడ్డి ,వినియోగదారుల సంఘం కార్యదర్శి ఎం భాస్కర్ రావు,కేవీవి లక్ష్మి,సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలపై అభ్యంతరాలు స్వీకారం

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

సామర్లకోట మండలం ఖాళీ అయిన వి.కె.రాయపురం-2 ఎం.పి.టి.సి స్థానానికి ఎన్నిక నిమిత్తం ఎన్నికల కమిషన్ ఆదేశానుసారం పోలింగ్ స్టేషన్ లిస్టును సోమవారం సామర్లకోట ఎంపిడిఒ డి.శ్రీ లలిత ప్రకటించారు. వీకే రాయపురం, బోయిన పుడి గ్రామాల్లో మూడు పోలింగ్ పోలింగ్ కేంద్రాలు వివరాలు ప్రకటించారు. ఈ నెల 7వ తేదీన రాజకీయ పార్టీ నాయకులను సమావేశ పరచి, అభ్యంత రాలు స్వీకరించి, 9వ తేదీన వాటిని పరిష్కరించి, 10 వ తేదీన తుది జాబితాను రాష్ట్ర ఎన్నికల సంఘం సిఇఒకు పంపను న్నట్లు నోటిఫికేషన్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ కార్యాలయం ఏఒ వి.వీర సాయి బాబు, గ్రామ కార్యదర్శుల పాల్గొన్నారు.

నోటికేషన్ ను ప్రదర్శిస్తున్న ఎంపిడిఒ శ్రీ లలిత

యానాం వార్తలు

కన్నుల పండువగా మీసాల వెంకన్న రథయాత్ర

ప్రజాశక్తి - యానాం

యానాం (మీసాల వెంకన్న కళ్యాణ మహోత్సవాలలో భాగంగా సోమవారం రథయాత్ర కన్నుల పండుగా కశిరెడ్డి వెంకట కష్ణయ్య,సత్య వీర వెంకన్న, యర్రా లక్ష్మణరావు, సుబ్రహ్మణ్యేశ్వరరావు సోదరుల ఆధ్వర్యంలో ఈ యాత్రను నిర్వహించారు. సాయంత్రం 4.40 గంటలకు ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్, ఆర్ఏఓ మునిస్వామి, ఎస్‌పి రఘునాయిగన్, ఈఓ సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ కె.రామకృష్ణ తదితరులు రథం వద్ద విశేష పూజలు నిర్వహించిన అనంతరం వేలాదిమంది స్వామి రథాన్ని లాగుతూ ముందుకు కదిలించారు. మేళతాళాలతో భాజా భజంత్రీల మధ్య రథయాత్ర చిన్న సెంటర్ నుంచి బయలుదేరి పిల్లారాయ వీధి మీదుగా కొత్త బస్టాండ్ వద్దకు చేరుకుంది. ఎస్‌పి రఘునాయిగన్ ఆధ్వర్యంలో ఎస్ఐలు శేరు నూకరాజు, కట్టా సుబ్బరాజు,పువ్వల వీరభద్ర స్వామి టీంలతో భారీ బందో బస్తు నిర్వహించారు. కొత్త బస్టాండ్‌లో స్వామివారి తీర్థం సందర్భంగా జనంతో ఆ ప్రాంత మంతా కిక్కిరిసిపోయింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైఎస్ఆర్‌సిపి నాయకులు ఎంఎల్‌సిలు తోట త్రిమూర్తులు, కర్రి పద్మశ్రీ, రాగిరెడ్డి దీప్తి, సుంకర పావని పాల్గొన్నారు.

రథోత్సవంలో పాల్గొన్న ఎంఎల్ఎ అశోక్, ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు, ఆర్ఎఒ మునిస్వామి

గృహ నిర్మాణాలకు రూ.95.70 లక్షల సహాయం

నియోకవర్గ పరిధిలో పుదుచ్చేరి మురికివాడల అభివృద్ధి పథకం ద్వారా చేపడుతున్న గృహ నిర్మాణాలకు రూ.95 లక్షల 70 వేలను 78 మంది లబ్దిదారులకు ఆర్థిక సహాయ చెక్కులను సోమవారం ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ అందజేశారు. ప్రభుత్వ అతిథిగృహం వద్ద జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మొదటి వాయిదా 11 మంది లబ్దిదారులకు ఒక్కొక్కరికి రూ.లక్షా 20వేలు చొప్పున రూ.13లక్షల 20 వేలు, రెండో వాయిదా 27మంది లబ్దిదారులకు రూ.లక్షా 60వేలు చొప్పున రూ.43లక్షల 20 వేలు, మూడో వాయిదా మొత్తం 40 మంది లబ్దిదారులకు రూ.70వేలు చొప్పున 23 మందికి రూ.16 లక్షలు 10వేలు, 13 మందికి రూ.లక్షా ఇరవైవేలు చొప్పున రూ.15లక్షల 60వేలు, నలుగురికి రూ.లక్షా 90వేలు చొప్పున రు.7లక్షల 60 వేలు చెక్కులను అందజేశారు. మొత్తం రూ.95.70లక్షల సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఆర్ఎఒ మునిస్వామి, మురికివాడల అభివృద్ధి పథకం అధికారులు పాల్గొన్నారు.

కొబ్బరి రైతులకు ప్రోత్సాహకాల పంపిణీ

సోమవారం స్థానిక మార్కెట్ కమిటీ కాంప్లెక్స్ లో డిపార్ట్మెంట్ ఆఫ్ అగ్రికల్చర్ ఫార్మర్స్ వెల్ఫేర్, అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్మెంట్ ఏజెన్సీ(ఆత్మ) ఆధ్వర్యంలో కొబ్బరి రైతులకు ఒక రోజు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కొబ్బరి రైతులకు ఆర్థికసహాయం రూ.5 లక్షల 4 వేల480 చెక్కులను ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ అందజేశారు. కార్యక్రమంలో ఆర్ఎఒ మునిస్వామి ,డిడి గణేషన్, వ్యవసాయాధికారి జోగిరాజు, ఖాన్ వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

చెక్కు పంపిణీ చేస్తున్న ఎంఎల్ఎ అశోక్, ఆర్ఎఒ మునిస్వామి

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న విసి ప్రసాదరాజు, విద్యార్థులు

టెక్ ఫెస్ట్ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - కాకినాడ

జెఎన్టియుకె ప్రాంగణంలో సోమవారం విసి పేషీలో యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ (యుసిఇకె) ఈఈఈ విభాగం ఆధ్వర్యంలో ఈనెల 18, 19 తేదీలలో నిర్వహించనున్న ఎన్ కర్సో-2కే23 టెక్నికల్ ఫెస్ట్ పోస్టర్, బ్రోచర్, వెబ్‌సైట్‌ను ఉపకులపతి జివిఆర్.ప్రసాదరాజు ప్రారంభించారు. వీసీ ప్రసాదరాజు మాట్లాడుతూ ఈ నెల 18, 19 తేదీ లలో ఈఈఈ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఎన కర్సో టెక్నికల్ ఫెస్ట్‌కు జెఎన్‌టియుకె, అనుబంధ కళాశాలలతో పాటు వివిధ యూని వర్సిటీలు, కళాశాలల నుండి విద్యార్థులు హాజరవుతారన్నారు. ఈ ఫెస్ట్‌లో భాగంగా వర్క్ షాప్ ఈవెంట్స్, విద్యార్థుల నూతన ఆవిష్కరణలు, స్టార్టప్‌లు, వినూత్న ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తు న్నట్టు తెలిపారు. ఐఐటి బాంబే సహకారంతో విద్యార్థుల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించేందుకు వర్క్ షాప్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. www.encurso2k23.com వెబ్సైట్ ఆసక్తి గల విద్యార్థులు ద్వారా రిజిస్టర్ కావాలని ఉపకులపతి సూచించారు. ఈఈఈ విభాగాధిపతి కె.రవీంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంఆర్ కళాశాల షాపింగ్ కాంప్లెక్స్ పరిశీలన

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక మహారాణి కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో కళాశాల ఎదురుగా నిర్మితమవుతున్న షాపింగ్ కాంప్లెక్స్‌ను సోమవారం కళాశాల పూర్వ విద్యార్థి, ప్రధాన దాత శ్రీలలిత ఇండస్ట్రీస్ అధినేత మట్టే సత్యప్రసాద్ ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థులు, కళాశాల యాజమాన్యం పరిశీలించారు. ఈ సందర్భంగా సత్యప్రసాద్ నిర్మాణానికి సంబంధించి పలు సూచనలు చేశారు. ప్రిన్సిపాల్ టి.వీరయ్య చౌదరి, కళాశాల కరస్పాండెంట్ జాస్తి రమేష్, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

లయన్స్ ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ఏలేశ్వరం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం ని కంటి వైద్య శిబిరంలో రాజానగరం జిఎస్ఎల్ సిబ్బంది వైద్య సేవలు అందించారు. యన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ ఏబివి ప్రసాద్ మాట్లాడుతూ శిబిరంలో ప్రముఖ కంటి వైద్య నిపుణులు ఎం.హిమజ, పి.పార్దులు 100 మందికి పరీక్షలు చేసి మందులు కళ్లజోళ్ళు ఉచితంగా అందజేశారన్నారు. మరో 11మందిని ఐఒఎల్ ఆపరేషన్ నిమిత్తం ఆస్పత్రికి తరలించామన్నారు. తూమురోతు గురవయ్య, కందుల ప్రభాకర్, లయన్స్ సభ్యులు ఉన్నారు.

ప్రయివేటు పాఠశాలల్లో

ఉచిత విద్యకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

ఉచిత, నిర్బంధ విద్య హక్కు చట్టం కింద, ప్రయివేటు, అన్ ఎయిడెడ్ పాఠశాల ల్లో 2023-24 విద్య సంవత్సరంలో ఒకటవ తరగతి లో ప్రవేశాల కొరకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మార్చి 4 న నోటిఫికేషన్ జారీ చేసినట్టు ఎంఇఒ వై.శివరామ కృష్ణయ్య సోమవారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. విద్య హక్కు చట్టం నిబంధనలు ప్రకారం ప్రైవేట్, అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో 25 శాతం సీట్లను కేటాయిస్తూ జీవో విడదల చేసినట్టు జిల్లా విద్యా శాఖాధికారి కెఎన్‌విఎస్ అన్నపూర్ణ తెలిపారన్నారు. ఇందులో భాగంగా సమాజంలో ప్రతికూల పరిస్థితుల ఏదోర్కుంటున్న వర్గాలకు చెందిన వారు అనగా అనాధ పిల్లలు, హెచ్ఐవి బాధిత పిల్లలు, దివ్యాంగుల కోసం 5 శాతం, ఎస్‌సిలకు 10 శాతం, ఎస్‌టిలకు 4 శాతం, బలహీన వర్గాలకు (బీసీ, మైనారిటీ, ఓసీ) చెందిన పిల్లలకు 6 శాతం సీట్లు కేటాయించినట్టు తెలిపారు. జరిగిందన్నారు. ఇందులో భాగంగా గ్రామీణ ప్రాంతాలలో నివసించే బలహీన వర్గాలకు చెందిన కుటుంబాలకు వార్షిక ఆదాయం రూ.1.20 లక్షలు పరిమితి, పట్టణ ప్రాంతాలలో నివసించే బలహీన వర్గాలకు చెందిన కుటుంబాలకు వార్షిక ఆదాయం రూ.1.44 లక్షలు పరిమితి ప్రాతి పదికగా తీసుకుని వారి కుటుంబాల పిల్లలు అర్హులుగా నిర్ణయిం చినట్టు తెలిపారు. ఈ అర్హతలు కలిగిన విద్యార్థుల తల్లి దండ్రులు నివసించే ప్రాంతానికి ఒక కిలో మీటరు నుండి 3 కిలోమీటర్ల దూరంలో గల ప్రైవేట్ పాఠశాలల్లో 2023-24విద్య సంవత్స రంలో ఒకటవ తరగతిలో ప్రవేశం కొరకు ఆన్‌లైన్‌లో http://cse.ap.gov.in విద్యాశాఖ వెబ్సైట్ ద్వారా స్టూడెంట్ రిజిస్ట్రేషన్ విండోలో దరఖాస్తు చేసుకోవచ్చున న్నారు. పూర్తి వివరాలకు దగ్గరలో ఉన్న గ్రామ, వార్డ్ సచివాలయం, ఎంఇఒ కార్యాలయంలో సంప్రదించాలని ఎంఈఒ శివరామ కృష్ణయ్య తెలిపారు.

యానిమేటర్లపై చర్యలు కోరుతూ ధర్నా

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

14 మహిళా డ్వాక్రా గ్రూపులను 14 లక్షలు రుణం ఇప్పించినట్టు నటిస్తూ కోటి రూపాయల వరకు ఏలేశ్వరం యూనియన్ బ్యాంకులో రుణం తీసుకున్నట్లు దళిత మహిళలను మోసం చేసిన డ్వాక్రా యాన్వేటర్లు సుంకర దుర్గ, మొగుడా రమణమ్మ, నాగం నాగలక్ష్మి అప్పటి బ్యాంక్ మేనేజర్ ఫీల్డ్ ఆఫీసర్ నగర పంచాయతీ ఉద్యోగి రామోజీ లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కాకినాడ ధర్నా చౌక్ వద్ద సిపిఐ ఎంఎల్‌వినోద్ మిశ్రా నాయకత్వంలో ధర్నా నిర్వహించారు. వినోద్ మిశ్రా, కోసిరెడ్డి గణేశ్వరరావులు మాట్లాడుతూ బ్యాంకుల నుండి, ప్రత్తిపాడు కోర్టు నుండి నోటీసులు వచ్చిన తర్వాత బ్యాంకులో సుమారు కోటి రూపాయల వరకు 14 గ్రూపుల దగ్గర నుండి దోపిడీ చేసిన విషయం బయటపడినా, సుంకర దుర్గ అనే మహిళను ఈవిషయంపై అడిగిన దళిత మహిళలను నాకు వైసిపి నాయకులు అండదండలు ఉన్నాయంటూ కులం పేరుతో దూషించిన దుర్గపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదు చేసి, సొమ్ములు కాజేసిన అందరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహిళలను మోసం చేసిన బ్యాంక్ అధికారుల పైన, డ్వాక్రా యాన్వేటర్ల పైన తగు చర్యలు తీసుకుని దళిత మహిళలకు న్యాయం చేయాలని కోరారు. వినోద్ మిశ్రా అనుబంధ ఏపీ మహిళా సంఘం రాష్ట్ర నాయకులు గండేటి నాగమణి, కాపారపు శాంతి కుమారి మసిరపు సుంకరమ్మ కారింగి మంగా తుమ్మ సత్యవేణి రాచెల్లి సత్యవతి గంపల రాజులమ్మ అంతిరెడ్డి ఏసమ్మ రాచర్ల అప్పల నరసమ్మ, పెదపూడి రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

పాస్‌పోర్టు పడిపోయినది

ఉప్పలగుప్తం మండలం, చినగడవల్లి గ్రామానికి చెందిన పులుసుగంటి దివాకర్, S/o. లక్ష్మణరావుకు చెందిన పాస్ పోర్టు పడిపోయినది. పాస్‌పోర్టు నెం. **M2764477.** పాస్ పోర్టు జిరాక్స్ నిమిత్తం ఉప్పలగుప్తం వెళ్ళుతుండగా మార్గం మధ్యలో పడిపోయినది. దొరికినవారు క్రింది అడ్రస్సుకు అందజేయగలరు.

పులుసుగంటి దివాకర్
S/o. లక్ష్మణరావు
చినగడవల్లి గ్రామం, ఉప్పలగుప్తం మండలం
డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
సెల్: 9553180153

ప్రకటన

నేను ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా స్థానిక సంస్థల ప్రతినిధుల నుండి ఆంధ్రప్రదేశ్ విధాన పరిషత్ సభ్యునిగా యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసియున్నాను. నాపై ఈ క్రింది కేసులు అమలాపురం కోర్టు పరిధిలో నమోదు అయ్యి ఉన్నవి.

**1) Cr. No.459/2017(CC 2089/2022)
U/S 341,188, 290, 506, 143 IPC
AJFCM, Court, Amalapuram Town PS**

**2) Cr.No.117/2022(CC 74/2023)
U/S 341, 186, 355, 506, R/w 34 IPC
AJFCM, Court Amalapuram Town PS**

కావున ఈ పేపర్ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.
అమలాపురం, ది.06-03-2023

ఇట్లు:
కుడుపూడి సూర్యనారాయణరావు
అమలాపురం
డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

ప్రకటన

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా స్థానిక సంస్థల ప్రతినిధుల నుండి ఆంధ్రప్రదేశ్ విధాన పరిషత్ సభ్యుని ఎన్నికకు సంబంధించి మా యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కుడుపూడి సూర్యనారాయణరావు పోటీ చేసియున్నారు. అతనిపై ఈ కింది కేసులు అమలాపురం కోర్టు పరిధిలో నమోదు కాబడి ఉన్నవి.

**1) Cr.No.459/2017(CC 2089/2022)
U/S 341,188, 290, 506, 143 IPC
AJFCM, Court, Amalapuram Town PS**

**2) Cr.No.117/2022(CC 74/2023)
U/S 341,186,355, 506, R/w 34 IPC
AJFCM, Court Amalapuram Town PS**

కావున ఈ పేపర్ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.
ముమ్మిడివరం, ది.06-03-2023

ఇట్లు: **పొన్నాడ వెంకట సతీష్‌కుమార్**
జిల్లా పార్టీ అధ్యక్షులు, వైఎస్ఆర్‌సిపి పార్టీ
డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

మహారాజశ్రీ 2వ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

O.S. 606/2021

Between:
Smt. Pinagadi Satya Manga Devi, W/o. Bala Murali Krishna, Hindu, aged 35 years, resident of 9-156/3, Jangala Colony Road, Kolamuru Sivaru, Konthamuru, Rajamahendravaram Rural Mandal, RJCJ. ...వాది

AND

Mallipudi Venkateswarlu and Others ...*Respondents*

Nadimpalli Sri Rama Varma, S/o. Sri Rama Raju, Hindu, aged 51 years, resident of Undi Village, Undi Mandal, West Godavari District.

...2వ ప్రతివాది

పై నంబరు దావాలో 2వ ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 15-03-2023 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
మద్దూరి సాయిభాస్కర్ శంకర్
రాజమండ్రి అడ్వకేట్
06-03-2023 రాజమండ్రి

మహారాజశ్రీ 2వ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

I.A. 278/2021, O.S. 606/2021

Between:
Smt. Pinagadi Satya Manga Devi, W/o. Bala Murali Krishna, Hindu, aged 35 years, resident of 9-156/3, Jangala Colony Road, Kolamuru Sivaru, Konthamuru, Rajamahendravaram Rural Mandal, RJCJ. ...పిటీషనర్/వాది

AND

Mallipudi Venkateswarlu and Others ...*Respondents*

Nadimpalli Sri Rama Varma, S/o. Sri Rama Raju, Hindu, aged 51 years, resident of Undi Village, Undi Mandal, West Godavari District.

...2వ రెస్పాండెంటు/ప్రతివాది

పై నంబరు పిటీషన్‌లో 2వ రెస్పాండెంటు/ ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 15-03-2023 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటీషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటిషన్‌ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
మద్దూరి సాయిభాస్కర్ శంకర్
రాజమండ్రి అడ్వకేట్
06-03-2023 రాజమండ్రి

కోర్టు ప్రకటన
మహారాజశ్రీ ముమ్మిడివరం జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. 60/2022

Between:
The Bank of Baroda, Muramalla Branch, Rep. by its Senior Manager ...*Plaintiff*

AND

Sri Gorrela Siva Shankar and Others ...*Defendants*

1. Sri. Gorrela Siva Shankar, S/o. Satyanarayana, Hindu, age 40 years, Agriculture, D.No. 2-26/A, Gadilanka (V), Mummidivaram Mandal, Dr. B.R.A.Konaseema Dt., Mummidivaram DMC.

పై నెంబరు దావాలో 1వ ప్రతివాదికి దావా సమనులు పేపరు ప్రకటన ద్వారా అమలుకు గాను **ది. 15-03-2023వ సం॥న వాయిదా అయియున్నది.** కనుక పై నెంబరు దావాలో 1వ ప్రతివాది వాయిదాకు **ఉదయం గం॥ 10.30 ని॥ల** లగాయతు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలియపర్చ వలయును. లేనియెడల 1వ ప్రతివాది పరోక్షమున తీర్మానించబడును.

వంక రామకృష్ణ విద్యాశంకరం
అమలాపురం వాది తరపు ప్లీడరు
06-3-2023 అమలాపురం

మహారాజశ్రీ 2వ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

I.A. No. 279/2021

Between:
Smt. Pinagadi Satya Manga Devi, W/o. Bala Murali Krishna, Hindu, aged 35 years, resident of 9-156/3, Jangala Colony Road, Kolamuru Sivaru, Konthamuru, Rajamahendravaram Rural Mandal, RJCJ. ...పిటీషనర్

AND

Mallipudi Venkateswarlu and Others ...*Respondents*

Nadimpalli Sri Rama Varma, S/o. Sri Rama Raju, Hindu, aged 51 years, resident of Undi Village, Undi Mandal, West Godavari District.

...2వ రెస్పాండెంటు

పై నంబరు I.A. లో 2వ రెస్పాండెంటు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 15-03-2023 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
మద్దూరి సాయిభాస్కర్ శంకర్
రాజమండ్రి అడ్వకేట్
06-03-2023 రాజమండ్రి

నోటీసు
మహారాజశ్రీ కొవ్వూరు 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

**I.A. No. 560/2022
I.A. No. 561/2022
O.S. No. 224/2022**

Between:
1. కొఠారు వరలక్ష్మి, భర్త: గుర్రాజు, డోర్ నెం. 4-6-10, టీచర్స్ కాలనీ, కొవ్వూరు, కొవ్వూరు (మం), తూ॥గో॥జిల్లా.
-పిటీషనర్/పిటీషనర్/వాది

మరియు

1. శ్రీమతి పెనుగొండ విజయలక్ష్మి మరియు 4గురు
-రెస్పాండెంట్లు/రెస్పాండెంట్లు/ప్రతివాద్లు

టు:
2 టు 4 రెస్పాండెంట్లు:

2. శ్రీమతి పెనుగొండ నాగమణి, భర్త: (లేటు) సురేష్, డోర్ నెం. 9-1-8/1, పాత సిండికేట్ బ్యాంకు వీధి, కొవ్వూరు, కొవ్వూరు మండలం, తూ॥గో॥జిల్లా.
3. మాస్టర్ పెనుగొండ మౌళి కృష్ణ, తండ్రి: (లేటు) సురేష్, డోర్ నెం. 9-1-8/1, పాత సిండికేట్ బ్యాంకు వీధి, కొవ్వూరు, కొవ్వూరు మండలం, తూ॥గో॥జిల్లా.
4. కుమారి పెనుగొండ జగదీశ్వరి, తండ్రి: (లేటు) సురేష్, డోర్ నెం. 9-1-8/1, పాత సిండికేట్ బ్యాంకు వీధి, కొవ్వూరు, కొవ్వూరు మండలం, తూ॥గో॥జిల్లా.

3, 4 రెస్పాండెంట్లు/ప్రతివాద్లు మైనర్లు అయినందున సంరక్షకురాలు/ తల్లి 2వ రెస్పాండెంటు/ 2వ ప్రతివాది

పై నెంబరు ప్రోనోటు దావా ఓ.యస్. నెం. 224/2022 నందు మరియు దావాలో దాఖలు చేసిన అటాచ్‌మెంటు పిటీషన్ ఐ.ఎ. నెం. 560/2022 నందు మరియు గార్డియన్ పిటీషన్ ఐ.ఎ. నెం. 561/2022 నందు 2 టు 4 రెస్పాండెంట్లు/ ప్రతివాద్లు అయిన మీకు ఎన్నిసార్లు దావా సమన్లు/ నోటీసులు పంపించుచున్నప్పటికి వాటిని మీరు తీసుకొనకుండా ఉద్దేశ్యపూర్వకంగా తిప్పి పంపించుచున్నందున సమన్లు/ నోటీసులు మీకు సబ్‌స్టిట్యూట్ సర్వీసు ద్వారా అమలు పరచుటకు ఉత్తర్వులు యిచ్చినందున పై కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం యీ ప్రకటన ద్వారా మీకు వాయిదా తెలియజేయడమైనది. కావున **ది. 14-03-2023వ తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీ యొక్క హాజరు నిమిత్తం వాయిదా అయ్యున్నది. ఆరోజున మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయి, మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 14-03-2023

యన్.వి.రమణ
పిటీషనర్/వాది తరుపు న్యాయవాది
స్థలం: కొవ్వూరు అడ్వకేట్, కొవ్వూరు
తేది:04-3-23 సెల్:9848544536

నోటీసు
మహారాజశ్రీ కొవ్వూరు 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

**I.A. No. 562/2022
I.A. No. 563/2022
O.S. No. 227/2022**

Between:
1. కొఠారు గుర్రాజు, తండ్రి: రత్తయ్య, డోర్ నెం. 4-6-10, టీచర్స్ కాలనీ, కొవ్వూరు, కొవ్వూరు (మం), తూ॥గో॥జిల్లా.
-పిటీషనర్/పిటీషనర్/వాది

మరియు

1. శ్రీమతి పెనుగొండ విజయలక్ష్మి మరియు 4గురు
-రెస్పాండెంట్లు/రెస్పాండెంట్లు/ప్రతివాద్లు

టు:
2 టు 4 రెస్పాండెంట్లు:

2. శ్రీమతి పెనుగొండ నాగమణి, భర్త: (లేటు) సురేష్, డోర్ నెం. 9-1-8/1, పాత సిండికేట్ బ్యాంకు వీధి, కొవ్వూరు, కొవ్వూరు మండలం, తూ॥గో॥జిల్లా.
3. మాస్టర్ పెనుగొండ మౌళి కృష్ణ, తండ్రి: (లేటు) సురేష్, డోర్ నెం. 9-1-8/1, పాత సిండికేట్ బ్యాంకు వీధి, కొవ్వూరు, కొవ్వూరు మండలం, తూ॥గో॥జిల్లా.
4. కుమారి పెనుగొండ జగదీశ్వరి, తండ్రి: (లేటు) సురేష్, డోర్ నెం. 9-1-8/1, పాత సిండికేట్ బ్యాంకు వీధి, కొవ్వూరు, కొవ్వూరు మండలం, తూ॥గో॥జిల్లా.

3, 4 రెస్పాండెంట్లు/ప్రతివాద్లు మైనర్లు అయినందున సంరక్షకురాలు/ తల్లి 2వ రెస్పాండెంటు/ 2వ ప్రతివాది

పై నెంబరు ప్రోనోటు దావా ఓ.యస్. నెం. 227/2022 నందు మరియు దావాలో దాఖలు చేసిన అటాచ్‌మెంటు పిటీషన్ ఐ.ఎ. నెం. 562/2022 నందు మరియు గార్డియన్ పిటీషన్ ఐ.ఎ. నెం. 563/2022 నందు 2 టు 4 రెస్పాండెంట్లు/ ప్రతివాద్లు అయిన మీకు ఎన్నిసార్లు దావా సమన్లు/ నోటీసులు పంపించుచున్నప్పటికి వాటిని మీరు తీసుకొనకుండా ఉద్దేశ్యపూర్వకంగా తిప్పి పంపించుచున్నందున సమన్లు/ నోటీసులు మీకు సబ్‌స్టిట్యూట్ సర్వీసు ద్వారా అమలు పరచుటకు ఉత్తర్వులు యిచ్చినందున పై కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం యీ ప్రకటన ద్వారా మీకు వాయిదా తెలియజేయడమైనది. కావున **ది. 14-03-2023వ తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీ యొక్క హాజరు నిమిత్తం వాయిదా అయ్యున్నది. ఆరోజున మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయి, మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 14-03-2023

యన్.వి.రమణ
పిటీషనర్/వాది తరుపు న్యాయవాది
స్థలం: కొవ్వూరు అడ్వకేట్, కొవ్వూరు
తేది:04-3-23 సెల్:9848544536

పురపాలక సంఘ కార్యాలయం - నిడదవోలు

File No. NDDULB-RTL0GB(RES)/1/2023-JA(A1)-NDD-EG, Date: 04-03-2023

రెండవ బహిరంగ వేలం నోటీసు

2023-2024 ఆర్థిక సంవత్సరంనకు అనగా తేది.01-04-2023 నుండి తేది.31-03-2024 వరకు నిడదవోలు పురపాలక సంఘంనకు సంబంధించిన ఈ దిగువ తెలిపిన వాటి యందు ఆశీలు వసూలు చేసుకొనుట మరియు ఫలసాయం కోసుకొను మొదలగు గుత్త హక్కులకు తేది.15-03-2023 ఉదయం 11:00 గం॥లకు పురపాలకసంఘ కార్యాలయం నందు కమీషనర్ వారిచే గాని వారి అనుమతి పొందిన మరొక అధికారి వారిచే గాని బహిరంగ వేలంలు నిర్వహించబడును. ఏకారణం తెలపకయే వేలంలను వాయిదా వేయుటకు లేదా రద్దుపరుచుటకు కమీషనర్ వారికి పూర్తి అధికారం కలదు. కావున బహిరంగ వేలంలో పాల్గొనువారు నెం.4 తేది.13-02-2023 గల గెజిట్‌లోని షరతులు రేట్లు చూచుకొని పాటదారులు బహిరంగ వేలంలో పాల్గొనవలెను. మరియు ఆసక్తిగల వారు ధరావత్తులు చెల్లించి రసీదులను మరియు సాల్వెన్సీ, ఇంటి దస్తావేజు, ఈ.సి. మరియు వాల్యుయేషన్ సర్టిఫికెట్‌ను ముందుగా దాఖలు పరచవలెను. గుత్తదారుడు వారపు సంత, రోడ్ మార్జిన్ మరియు రోజు వారి మార్కెట్ నందు గుత్తహక్కుకు జరుగు పాట మొత్తంనకు స్విపింగ్ చార్జిస్ మరియు వాటి మొత్తం పై 18% జి.ఎస్.టి. అదనం.

వ. నెం.	పాట వివరం	ప్రథమ ధరావత్తు రూ.	సాల్వేన్సీ మొత్తం రూ.	స్టాంప్ డూటీ ప్రథమ ధరావత్తు రూ.
1	వారపు సంత, రోడ్ మార్జిన్ మరియు రోజువారి మార్కెట్ నందు ఆశీలు వసూలు చేసుకొనుట	2,00,000/-	5,00,000/-	50,000/-
2	గొర్రెలు, మేకలు మరియు కోళ్ళు వధించినందుకు రుసుములు వసూలు చేసుకొనుట	10,000/-	25,000/-	1,000/-
3	కొబ్బరి చెట్లు కాయలు, తాటి చెట్లు ఆకులు కాయలు కోసుకొనే హక్కు	5,000/-	15,000/-	1,000/-
4	పచ్చగడ్డి కోసుకొనే హక్కు (స్విపర్స్ కాలనీ, కంపోస్టు స్థలంలో మరియు ఉద్యోగస్తులు కాలనీలో)	5,000/-	15,000/-	1,000/-

కావున ఇతర వివరములు కార్యాలయం పని చేయు వేళలందు రెవిన్యూ విభాగం నందు సంప్రదించవచ్చును.

సం/- **కమీషనర్**, నిడదవోలు పురపాలక సంఘం

మహారాజశ్రీ మోటర్ సైకిల్ యాక్సిడెంట్స్ క్లైమ్ ట్రిబునల్ 12వ అదనపు జిల్లా జడ్జి పిఠాపురం వారి కోర్టులో

M.V.O.P. No. 3/2022

Between:
వాజిరెడ్డి శ్రీ గణేష్ ధర్మ ...పిటీషనర్

మరియు

నాయుడు పట్టాభి మరియు ఇతరులు ...రెస్పాండెంట్లు

టు: రెస్పాండెంట్ నెం. 2:
సుంకర సీతారామమ్మ, W/o. వెంకటరావు,
హిందూ, వయస్సు 45 సం॥లు,
ఓనర్ ఆటో రిక్షా నెం. AP05 TD 5327
డో.నెం. 6-166, మెయిన్ రోడ్,
చిత్రాడ గ్రామం, పిఠాపురం మండలం,
పిఠాపురం జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టు పరిధి.

నోటీసు

పై నెంబరు గల మోటరు యాక్సిడెంట్ పరిహారము నిమిత్తం పిటీషనర్ దాఖలు చేసుకున్న పిటీషన్‌లో మీరు 2వ ప్రతివాదిగా ఉన్నారు. ఈ పై నెంబరు గల పిటీషన్‌లో శ్రీ కోర్టువారు మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినప్పటికీ మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున పై నెంబరు గల పిటీషన్ **ది. 14-03-2023వ** తేదీన వాయిదా అయి ఉన్నది. కావున ఆ రోజు **ఉదయం గం. 10-30 ని॥లకు** మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియజేయవలెను. లేని యెడల పై పిటీషన్‌లో మీకు పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

|| ఇది శ్రీ కోర్టువారి ఆర్డరు ప్రకారం జారీచేయబడిన నోటీసు ||

పి.వి.ఎస్.ఆర్. మూర్తి, అడ్వకేట్
పిఠాపురం. డో.నెం. 4-2-133, కుచివారి వీధి,
ది.06-03-2023 పిఠాపురం. సెల్: 9848006149